నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

శుక్రవారం 13 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 13, 2023 | NALGONDA | పేజీలు : 12 PAGES


## దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు

# ఆరోగ్య రక్ష

- పాలియేటివ్ కేర్ సెంటర్‌తో ఉపశమనం
- నల్లగొండ జనరల్ దవాఖానలో గతేడాది నుంచి సేవలు అందుబాటులోకి..
- క్యాన్సర్‌తోపాటు పలు రోగాలకు చికిత్స
- జిల్లాలో 1200 మంది వినియోగం
- మంచం దిగలేని వారికి ఇంటి వద్దే చికిత్స



నల్లగొండలోని పాలియేటివ్ కేర్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న రోగులు

5

దీర్ఘకాలిక రోగాలతో ఇబ్బంది పడుతున్న వారికి పాలియేటివ్ కేర్ సెంటర్ ఎంతో ఉపశమనం కలిగిస్తున్నది. నల్లగొండలోని జనరల్ దవాఖానలో గతేడాది ప్రారంభమైన సేవలు బాధితులకు స్వాంతన చేకూరుస్తున్నాయి. ప్రధానంగా క్యాన్సర్‌తోపాటు డయాబెటిస్, టీబీ రోగులకు ఈ కేంద్రంలో చికిత్స చేస్తున్నారు. బ్రెస్ట్ క్యాన్సర్, క్లోమ గ్రంధి క్యాన్సర్ ఉన్న వారు జీవితకాలం ట్రీట్‌మెంట్ తీసుకోవాల్సి ఉండగా తీవ్రమైన నొప్పి నుంచి వారికి పలు చికిత్సతో ఊరట కలిగిస్తున్నారు. ఈ కేంద్రం సేవలను నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1200 మంది వినియోగించుకుంటున్నారు. ఇందులో 960 మందికి పైగా క్యాన్సర్ బాధితులే ఉన్నారు. పాలియేటివ్ కేంద్రంలో ఒక డాక్టర్, ఫిజియోథెరపిస్ట్, నలుగురు స్టాఫ్ నర్సులు, ముగ్గురు ఆయాలు, వాహనంతోపాటు డ్రైవర్ అందుబాటులో ఉంటారు. మంచం నుంచి దిగలేని రోగులకు అలన కార్యక్రమం ద్వారా వారి ఇంటి వద్దకు వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నారు.

*– నీలగిరి, అక్టోబర్ 12*



## సీఎం కేసీఆర్ పాలనలోనే

# మరింత అభివృద్ధి

- పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలువాలి
- సూర్యాపేట నియోజకవర్గంలో తొమ్మిదేండ్లలో రూ.7,500 కోట్ల అభివృద్ధి పనులు
- దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- గట్టికల్‌కు చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరిక

8లో..



గట్టికల్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

ఇప్పటివరకు చేసింది కొంత మాత్రమేనని, చేయాల్సింది చాలా ఉన్నదని, మరింత అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలువాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూర్.ఎస్ మండలం గట్టికల్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గంలో తొమ్మిదేండ్లలో రూ.7,500 కోట్ల అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టామని, ఒక్క ఓటు ఎంత మార్పు తీసుకొచ్చిందో గుర్తుంచుకోవాలన్నారు. దళితబంధుతో ఎన్నో దళిత కుటుంబాలు ఆర్థిక పరిపుష్టి సాధించాయని, సీఎం కేసీఆర్ ఆదర్శ పాలనకు ఈ పథకం నిదర్శనమని తెలిపారు.

*– ఆత్మకూర్.ఎస్, అక్టోబర్ 12*

## దసరా సెలవులొచ్చేశాయ్..

బతుకమ్మ, దసరా పండుగలకు రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్లకు సెలవులు ప్రకటించింది. ఈ నెల 13 నుంచి 25 వరకు సెలవులు ఇవ్వడంతో విద్యార్థులు సంతోషంగా ఇంటిబాట పట్టారు. హాస్టళ్ల లో ఉండే విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి సొంత గ్రామాలకు బయల్దేరారు. దాంతో బస్టాండ్లు కిటకిటలాడాయి.

*– నల్లగొండ సిటీ అక్టోబర్ 12*

8లో..




నల్లగొండ బస్టాండ్‌లో సొంతూళ్లకు వెళ్తున్న విద్యార్థులు

# బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జిల నియామకం

నల్లగొండకు నరేందర్‌రెడ్డి, నకిరేకల్‌కు బడుగుల లింగయ్య, సాగర్‌కు కోటిరెడ్డి, రాంచందర్‌నాయక్



బీఆర్‌ఎస్ ఎన్నికల వ్యూహంలో తనదైన శైలిలో దూసుకుపోతున్నది. ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించి ఈ నెల 15 వ తేదీన బీ ఫారం ఇచ్చేందుకు సిద్ధమవుతున్నది. మరోవైపు నియోజకవర్గాల్లో బాధ్యతల పైన దృష్టి సారించింది. గురువారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉమ్మడి జిల్లాలోని పలు నియోజకవర్గాలకు ఎన్నికల ఇన్‌చార్జిలుగా సీనియర్ నేతలను నియమిస్తున్నట్లు ప్రకటించారు. నల్లగొండ నియోజకవర్గానికి జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్‌కు రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, కోదాడకు ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, నాగార్జునసాగర్‌కు ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్, హుజూర్‌నగర్‌కు ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డిలను నియమిస్తున్నట్లు ప్రకటించారు. బీఆర్‌ఎస్‌కు ప్రజల్లో మంచి ఆదరణ ఉందని, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

*– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 12(నమస్తే తెలంగాణ)*

## అస్థిత్వ వేదికలు ఆత్మగౌరవ భవనాలు

- సూర్యాపేట జిల్లాలో కుల, ఉద్యోగ, కార్మిక సంఘాలకు భవనాలు
- ఎన్నో ఏండ్ల కలకు రూపమిచ్చిన మంత్రి జగదీశ్‌రెడ్డి
- ఇప్పటికే అందుబాటులోకి వచ్చిన పలు కుల సంఘాల భవన్‌లు
- ఇటీవల మరో 19 భవనాలకు శంకుస్థాపన

4లో..